# THE POSITION OF THE WOMEN IN THE CHURCH.

# సంఘము నందు స్త్రీ యొక్క స్థానము

### సంఘము నందు స్త్రీ అధికారం చేయవచ్చా?

### క్రైస్తవ సంఘము నందు స్త్రీలు బోధకులుగా నుండవచ్చా?

ప్రస్తుతము ఈ విషయంలో అనేక సంఘ సంస్థల యందు అనేకులు దేవుని వాక్యమునకు బదులుగా లోకము మాట వినుచున్నారు. మనం దేవుని స్పష్టమైన మాటను విందాం. నిత్యత్వ పక్షముగా అది మన అన్ని ప్రశ్నలకు సమాధానమిలిస్తుంది. మన లూథరన్ సంఘ విభాగము దేవుని వాక్యమునకు నమ్మకముగా హత్తుకొని యుండును గాక!

## స్త్రీ, పురుషులను సృష్టించుట:

స్త్రీ, పురుష సంబంధమును బాగా అర్ధం చేసి కోవాలంటే మనం సృష్ట్యారంభమునకు 6వ దినమున దేవుడు వారిని సృజించిన విషయమును జ్ఞాపకం చేసికొనవలెను. దేవుడు పురుషుని మొదట చేశాడు. ఆ తర్వాత అవ్వను అనగా స్త్రీ ని చేశాడు. "అప్పుడు దేవుడైన యెహోవా ఆదామునకు గాఢనిద్ర కలుగచేసి అతడు నిద్రించినప్పుడు అతని ప్రక్కటెముకలలో ఒక దానిని తీసి ఆ చోటును మాంసముతో పూడ్చి వేసెను. తరువాత దేవుడైన యెహోవా తాను ఆదాము నుండి తీసిన ప్రక్కటెముకను స్త్రీనిగా నిర్మించి ఆమెను ఆదామునొద్దకు తీసికొనివచ్చెను." ఆదికాండము 2:21-22. ఆదాము అను పురుషుని కొరకు స్త్రీసహకారిగా ఉండవలెననుటకు సూచనయై యున్నది.కుటుంబమునకు స్త్రీ సహాయంతో పురుషుడు శిరస్సై ఉన్నాడు. పాపములో పడిన తర్వాత పురుషుడు మరియు స్త్రీ సంబంధమును గూర్చి "అతడు నిన్ను ఏలును" అని దేవుడు స్త్రీ తో ఆది 3:16. ఆది నుండి ఇది దైవాజ్ఞ అయి ఉన్నది.పురుషుడు గృహమునకు శిరస్సు. అతడు భార్యను ఏలవలెను. స్త్రీ అతనికి లోబడవలెను మరియు సాటియైన సహాయముగా ఉండవలెను.

## స్త్రీ, పురుషులు దేవునితో సంబంధము కలిగియుండు స్థితి:

దేవుని ఆజ్ఞను అతిక్రమించిన వారుగా స్త్రీ పురుషులు శిక్షించబడినారు. అందరూ పాపులే మరియు దేవుని మహిమలోనికి వచ్చుచున్నారు- అనగా పురుషుడు, స్త్రీ ఇరువురూ. పురుషుడు  కాని, స్త్రీ కాని మంచిని జరిగించిన వారెవరూ లేరు. దేవుని వాక్యము మరియు మార్గములనుండి ప్రక్కకు తొలగించుటకు కారణమగు పాప శరీరముతోనే అందరూ జన్మించారు. రోమా 3:10-18 చదవండి. స్త్రీ పురుషులిరువురూ రక్షణ పొందనవసరమైన పాపులే.

పాపులైన స్త్రీ, పురుషులను రక్షించుటకు ఏసు వచ్చెను. ఏసు మానవులకందరికీ రక్షకుడు. ఈ దుష్ట ప్రపంచములోని సమస్త మానవ పాపములకు నిష్కళంకమైన దేవుని గొఱ్ఱెపిల్ల రక్తం ద్వారా మూల్యం చెల్లించబడింది. అందరు పాపులయిన విధంగానే అందరి పాపములు కలువరి సిలువలో క్షమించబడినాయి. ఇప్పుడు దేవుడు అంతట అందరిని పశ్చాత్తాప పడుటకు, విశ్వసించుటకు పిలుచుచున్నాడు.

స్త్రీ, పురుషులిరువురూ పాపులయినట్లుగానే, వారిరువురిలో భేదము ఉన్నప్పటికీ వారిరువురికీ క్షమాపణ యున్నది. పురుషునికీ, స్త్రీ కీ జీవిత బాధ్యతలలో తేడాలున్నవి. పిల్లలను గర్భమున మోయు బాధ్యత పురుషునికి కాదు,స్త్రీ కి మాత్రమే ఇవ్వబడినదను విషయమును ఎవరూ నిరాకరించలేరు. వారిలో ఇక్కడ లింగభేదము మాత్రమే యున్నది. పురుషుడు శారీరకముగా స్త్రీ కన్నా బలవంతుడు. దేవుడు అనుగ్రహించిన స్థానములలో అన్ని విషయములలో వానికి భేదము కలదు.

## గృహము నందు పురుషుడు - స్త్రీ:

" క్రీస్తు నందలి భయముతో ఒకనికొకడు లోబడి యుండుడి." ఎఫెసీ 5:21. జీవితంలో తమ స్థానములలో దేవుని ఆజ్ఞనుసారంగా ఒకరికొకరు లోబడవలెను. ఏదేను తోటలో పురుషునికి స్త్రీ ని అప్పగించినప్పుడే దేవుడు వివాహమును, గృహమును స్థిరపరచెను. వీరిరువురూ గృహములో ఏ విధముగా ఉండాలో దేవుడు నిర్ణయించును." స్త్రీలారా, ప్రభువునకు వలె మీ సొంత పురుషులకు లోబడి యుండుడి. క్రీస్తు సంఘమునకు శిరస్సై యున్న లాగున పురుషుడు భార్యకు శిరస్సై యున్నాడు. క్రీస్తే  శరీరమునకు రక్షకుడై యున్నాడు. సంఘము క్రీస్తునకు లోబడినట్టుగా భార్యలు కూడ ప్రతి విషయములోను తమ పురుషులకు లోబడవలెను." ఎఫెసీ 5:22-24. సంఘము తన ప్రభువునకు తిరుగుబాటు చేయకూడదని మనము గట్టిగా చెప్పవచ్చు కనుక భార్యలు భర్తలకు విధేయులుగా మాత్రమే కాని ఎదిరించు వారుగా ఉండకూడదు. సంఘము తన ప్రభువు మాట వింటుంది, లోబడి అదే విధముగా భార్య తన సొంత భర్తకు లోబడవలెను. భార్య తన భర్త పనులను, మాటలను పూర్తిగా అంగీకరించకపోవచ్చు.అతడు పాపము చేయనంతవరకూ మరియు ఆమె కూడా పాపము చేయుటకు ప్రేరేపింపబడనంతవరకూ ప్రతి విషయములో ఆమె భర్తకు లోబడవలెను.

"పురుషులారా, మీరును మీ భార్యలను ప్రేమించుడి అటువలె క్రీస్తు కూడ సంఘమును ప్రేమించి, అది కళంకమైనను, ముడుతయైనను అట్టిది మరి ఏదైనను లేక, పరిశుద్ధమైనది గాను, నిర్దోషమైనదిగాను మహిమగల సంఘముగాను ఆయన తన యెదుట దానిని నిలువ బెట్టుకొనవలెనని, వాక్యముతో ఉదక స్నానము చేత దానిని పవిత్ర పరచి, పరిశుద్ధ పరచుటకై దానికొరకు తన్ను తాను అప్పగించుకొనెను. అటు వలెనే పురుషులు కూడా తమ సొంత శరీరములను వలె తమ భార్యలను ప్రేమింపబద్ధులై యున్నారు. తన భార్యను ప్రేమించువాడు తన్ను ప్రేమించుకొనుచున్నాడు."ఎఫెస్తీ 5:25-28. దేవుడు సంఘమును ఎంత గొప్పగా ప్రేమించాడో, ఆ విధముగానే భర్తలు కూడ తమ భార్యలకు బద్ధులై యుండవలెను. "ఆలాగైతే ధర్మశాస్త్రమెందుకు! ఎవనికి ఆ వాగ్దానము చేయబడెనో ఆ సంతానము వచ్చువరకు అది అతిక్రమములను బట్టి దానికి తర్వాత ఇయ్యబడెను.అది మధ్యవర్తి చేత దేవదూతల ద్వారా నియమింపబడెను." గలతీ 3:19. "అటువలెనే పురుషులారా, జీవమను కృపావరములో మీ భార్యలు మీతో పాలివారై యున్నారని యెరిగి, యెక్కువ బలహీనమైన ఘటమని భార్యను సన్మానించి, మీ ప్రార్ధనలకు అభ్యంతరము కలుగకుండునట్లు, జ్ఞానము చొప్పున వారితో కాపురము చేయుడి." 1 పేతురు 3:7. మనము ఈ లేఖన భాగములలో భర్తలు తమ భార్యల పట్ల కఠినముగా ఉండుట చూడము. అతడు ఆమెను ఏలవలసినప్పటికీ, ప్రేమతో ఏలుబడి చేయవలెను.

గృహమునందు ప్రతి ఒక్కరికి ఒక కర్తవ్యము, ఒక స్థానము ఇవ్వబడినవి. "మెట్టుకు మీలో ప్రతి పురుషుడును తనను వలె తన భార్యను ప్రేమింపవలెను, భార్యయైతే తన భర్తయందు భయము కలిగి యుండునట్లు చూచుకొనవలెను." ఎఫెసీ 5:33.

## సంఘము నందు స్త్రీ, పురుషులు:

దేవుడు గృహమును కుటుంబమును ఏర్పరిచిన విధముగానే, భూమిమీద ఆయన తన సంఘమునకు కూడ ఏర్పాటు చేసెను. గృహములో వారికి కొన్ని పద్ధతులు, బాధ్యతలు ఏవిధముగా ఉన్నాయో, సంఘమునందు కూడా వారికి కొన్ని పద్ధతులు, బాధ్యతలు ఉన్నాయి.

గృహమునకు, భార్యకు పురుషుడు ఏ విధంగా శిరస్సై ఉన్నాడో, అనే విధముగా పురుషుడు సంఘమునకు కూడా శిరస్సై ఉన్నాడు. క్రొత్త నిబంధన యందున్న విధముగా ఒక సంఘ గురువు, ఒక సంఘ నిర్వాహకుడు ఒక సంఘ పెద్ద సంఘ కార్యములను చూచును.వారిలో ప్రతి ఒక్కరూ ఒక భార్యకు భర్తయై యుండవలసి యున్నారు. 1 తిమోతి 3:2, 3:12. తీతు 1:6. ఈ అంత్యదినములలో మనిషి దైవాజ్ఞల నుండి తొలగుటకు ప్రయత్నించునని దేవుడు ముందుగానే ఎరిగి యున్నాడు.సంఘములో పురుషులు, స్త్రీలు, పిల్లలందరిమీద ఒక నాయకునిగా, బోధకునిగా,అధికారిగా శిరస్సు వలె ఉండుట అనగా సంఘమునకు శిరస్సు అని అర్ధము. గృహమునకు పురుషుడు శిరస్సై యున్న ప్రకారము, సంఘమును ఏలు శిరస్సు కూడా పురుషుడై యుండవలెను.

స్త్రీలు మౌనముగా ఉండి, సంపూర్ణ విధేయతతో నేర్చుకొనవలెను. స్త్రీ మౌనముగా ఉండవలసినదేగాని, ఉపదేశించుటకైనను,పురుషుని మీద అధికారము చేయుట కైనను ఆమెకు సెలవియ్యను. 1తిమో 2:11,12. స్త్రీలు పిల్లలకు బోధించుట మెచ్చుకొనదగిన విషయము. కాని వారు సంఘమునందు పురుషులకు బోధించుట దేవుని ఆజ్ఞను ధిక్కరించుటయే. సంఘమునందు అధికార మనునది పురుషుల యొక్క స్థిరమైన హక్కు. మనము 1 తిమోతి, తీతులలో చూచిన విధముగా ఈ పద్ధతి బాగా స్థిరీకరించబడినది. ఒకవేళ స్త్రీ బోధకురాలు కానీ, కాపరి గానీ అయితే, పురుషుని మీద అధికారం ఎవరు చేస్తారు? స్త్రీలు పురుషులకు బదులుగా సంఘము నందు నిర్ణయములు చేయుటకు అంగీకరిస్తే వారు పురుషుల మీద అధికారం చేయుచున్నట్లే. పురుషులు పాల్గొనుచున్న ఒక పరిశుద్ధ గ్రంధ పఠనమును గానీ, సండే స్కూలును గానీ ఒక స్త్రీ నిర్వహించుచున్నట్లయితే, అప్పుడు సంఘము నందు ఆమె పురుషుని మీద అధికారం చేయుచున్నట్లే. పురుషుల మీద ఏ రకమైన అధికారియైనా, పురుషుల మీద అధికారం చేయవలసిందే.దేవుడు ఒక సరియైన క్రమమును ఏర్పాటు చేసెను. ఆయన నిర్దేశించిన వాటిని మనం అనుసరించాలి.దానికి బదులుగా మనము మన సొంత పద్ధతులను అనుసరించిన యెడల అప్పుడు మనము పాపము చేయుచున్నవారము.

కొరింధీ సంఘము నందు పౌలు తిమోతి తో ఈ ఆజ్ఞను గూర్చి వెల్లడిచేయుచున్నాడు."ఆలాగే పరిశుద్ధుల సంఘములన్నిటిలో దేవుడు సమాధానమునకే కర్తగాని అల్లరికి కర్త కాడు.

స్త్రీలు సంఘములలో మౌనముగా ఉండవలెను.వారు లోబడియుండవలసినదే గాని, మాటలాడుటకు వారికి సెలవులేదు. ఈ లాగున ధర్మశాస్త్రము చెప్పుచున్నది. వారు ఏమైనను నేర్చుకొనగోరిన యెడల, ఇంట తమ తమ భర్తల నడుగవలెను, సంఘములలో స్త్రీ మాటలాడుట అవమానము. దేవుని వాక్యము మీ యొద్దనుండియే బయలు వెళ్ళెనా? మీ యొద్దకు మాత్రమే వచ్చెనా" 1 కొరింధీ 14:33-36.ఇది ఖచ్చితముగా పౌలు కఠినముగా హెచ్చరించిన విషయములలో ఒకటి. మనమేమి చెప్పుదుము?

కొరింధీ సంఘమునకు చెప్పబడిన ఈ ఆజ్ఞ చాలా నిక్కచ్చి యైనది. ఈ సంఘము భాషలను గూర్చిన అయోమయముతోను,పార్టీతత్వముతో విడిపోయి ఉన్నది.మరియు పురుషుల మీద తప్పుడు మార్గములో అధికారము చేయుటకు ఈ అయోమయమును స్త్రీలు ఖచ్చితముగా ప్రోత్సహించిరి. సంఘారాధన యందు పురుషులే నేర్పించాలి, బోధించాలి.కొరింధీ సంఘస్త్రీలు

లోబడవలసియున్నది కాని,పురుష బోధకులతో వాదించుటకు గాని,మాట్లాడుటకు గాని వీలు లేదు.

## ప్రస్తుతం ?

ప్రస్తుతం సంఘమునందు స్త్రీ బోధకురాలిగా గాని, కాపరిగా గాని అధికారం చేయగలదా? దేవుని వాక్యం కాదని చెప్తుంది. పురుషుని మీద అధికారం చేయుచూ, సంఘకార్యములను స్త్రీ పర్యవేక్షించగలదా? దేవుని వాక్యం కాదని చెప్తుంది.స్త్రీలు ఇతర స్త్రీలకు, పిల్లలకు బోధించుచున్నట్లయితే, అది మంచిది.స్త్రీలకు సంఘమందున్న ఇతర స్త్రీల మీద, పిల్లల మీద అధికారమున్నట్లయితే అది మంచిది.కాని దేవుని ఆజ్ఞకు ఒక ఉద్దేశ్యమున్నది. వారు గృహమునకు శిరస్సై యున్నట్లుగా సంఘమును ఏలుటకు దేవుడు పురుషులకు ఆజ్ఞ ఇచ్చాడు.

పౌలు వ్రాసిన విషయం ప్రస్తుత కాలమునకు తగినది కాదు అను వారెవరైన ఉన్నట్లయితే ఎందుకు తగినవి కావో కూడా తెలియచెప్పవలెను.మనము ప్రస్తుతము అనుసరించుటకు తగనటువంటి ఆచారములు కొన్ని అప్పటి కొరింధీయులలో కలవు. కాని గృహము నందు, సంఘమునందు ఇవ్వబడిన దేవుని దివ్యాజ్ఞ అన్నితరములకు తగినటువంటిది. ప్రేమగల రక్షకుడి వాక్యము సత్యమును తెలియచేయును.దేవునితో విభేదించుచూ స్థిరములేక మారుచుండునటువంటి పాప పూరితమైన ఆలోచనలను కాక, దేవుని వాక్యమును చెవియొగ్గి విందాం.